# సుందరి - సైకోయనాలిసిస్



సుంటి పుండరీకాక్షయ్య - వేమకోటి సీతారామశాస్త్రి

శ్రీ సుప్రభాత సమయాన యేనుగు ఘీంకారం.

అప్పులరావుఉలిక్కిపడ్డాడు. మామూలుగా నిద్రలో కాదు.

ఆరు మాసాలుగా అద్దె బకాయిపడ్డ అద్దె ఇంట్లో కూర్చుని టీ కొట్టునుండి తెప్పించుకున్న అరువు టీ త్రాగుతూ, ఆరిపేసిన అర బీడీ వెలిగించుకొని పొగను విలాసంగా గాలిలోకి రింగురింగులుగా విడుస్తూ, ముళ్ళపూడి ఋణానందలహరి చదువుతూ, కొత్త అప్పులు చేయటం ఎలాగా అన్న ఆలోచనలతో సతమత మవుతున్న శుభ సందర్భంలో ఇది వినటం జరిగింది.

గుమ్మం ముందు యేనుగు ఆగింది.

తర్వాత విక్రమార్కుడు కనిపించాడు.

అప్పులరావు కామ రూప విద్య జ్ఞాపకం లేనందుకు విచారించాడు. పెరటి గుమ్మం లేకుండా గది కట్టించినందుకు ఇంటిగల ముసలమ్మను ముప్పైతిట్లు తిట్టాడు.

ఏనుగంటే యేనుగుకాదు...అది ఇంపాలాకారు.

విక్రమార్కుడంటే విక్రమార్కుడు కాదు ..అతను సవర్రాజు.

సవర్రాజు ఇంపాలా కారు ఓనరు.

అప్పార్రావుకు చిన్ననాటి మిత్రుడే కాకుండా ఆరొందలు అప్పిచ్చిన ఆపద్బాంధవుడు.

ఆరు సంవత్సరాలనుండి అప్పువసూలు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న అద్వితీయ శూరుడు.

షాట్ కు రెడీఅవుతున్న సినిమాహీరో డ్యూప్ లా బండెడంత చిరునవ్వు మొఖాన తగిలించుకుని ఎదురెళ్లాడు అప్పార్రావు. సవర్రాజు ముఖం మసాలవడలు కాగుతున్న మూకుడులా ధుమధుమలాడుతోంది. "హలో" అనబోయి నాలిక్కొరుచుకున్నాడు. ముళ్ళపూడి భాషలో దాని కర్థం వేరు. ఇద్దరిమధ్యా రెండుక్షణాలు నిశ్శబ్దం బంతాట ఆడుకుంది.

"ఒరేయ్ సవరా! (సవర్రాజు చిన్నప్పటి ముద్దుపేరు) ఆరొందలు అప్పు వసూలు చేసుకోవడానికి, పదడుగుల ఇంపాలాకారు వేసుకుని, ఈ వాడనంతా అదరగొట్టడానికి రావటం బాగులేదురా. నీలాంటి వాళ్ళ జులుం తగ్గించడానికే ప్రభుత్వం పెట్రోలు ధర పెంచినా నీకింకా బుద్ధి రాలేదురా. కాకిచేత కబురంపినా కనీసం కార్డుముక్క రాసినా నేను రానా" అన్నాడు.

సవర్రాజుకు కోపం రాలేదు. నవ్వొచ్చింది.

"ప్రభుత్వం యేంచేసినా పెద్దాళ్ళ మంచికోసమే చేస్తాది. లీటరు పదిరూపాయలు చేసినా ప్రజలే భరిస్తారు. ఎలాగంటావా మేమిచ్చే డబ్బుమీద వడ్డీరేటు పెంచేస్తాం. ఈ లిటిగేషను నీకు తెలియదులే ప్రజలు వేరూ - ప్రభుత్వం వేరూ" అన్నాడు. గదిగోడలు నలుమూలలా చూస్తున్నాడు. విలువైన వస్తువేమీ కన్పించలేదు. గిన్నె, కంచం, ముంత గూడా లేవు. అంగుళంలో పదో వంతు వరకూ [illegible]

డివానలో ఆశ్రయంకోసం తలదాల్చు న్న ఆర్త జనుల్లా గదిలో ఒకమూలగా క్రమించుకున్నాయి.

అతని చూపుల్లో ఆకలిని గ్రహిం నాడు అప్పలరావు.మళ్ళా మరొక చిరు నవ్వు తగిలించుకున్నాడు.

"చాలా గొప్పగా చెప్పావు సవ రాజూ! నువ్వీ వడ్డీ వ్యాపారాలు మానేసి, వొచ్చే ఎలక్షన్లలో ఎమ్మె ల్యేగా నిలబడిపో. తప్పదియ్య నా చేతిలో ఈ సిటీలో సగంకు పైగా తెలి సిన వోట్లున్నాయి. తెలవడమంటే నీకు దగ్గర్లాగానే వాళ్ళందరి దగ్గర అప్పుతీసు కున్నాననుకో. నాకున్న పలుకుబడితో నువ్వు ఎమ్మెల్యే అయిపోయి, ఆ తర్వాత మంత్రిపదవికి పోటీచేయి. తప్పకుండా అవుతావు. అప్పుడు నేను నీకు మద్ద తుగా వుంటాను." ఇంకా యేమోచెప్ప బోతున్నాడు. అంతలోనే అప్పలరావు కాలరు పట్టి సవరాజు చేతిలోకివచ్చింది.

"ఒరేయ్! ఇలాంటి డైలాగులుచాలా సంవత్సరాలనుండి విన్నారా! ఇకనువ్వు బాకీ తీర్చడానికి నాకు అరచేతిలో ఉసిరికాయలు చూపించకు. కొత్త డైలా గులు చెప్పకు. రేపు వొకటో తారీకు. జీతాలు ఇస్తారు. ప్రతీ నెలా నువ్వు తప్పించుకుంటున్నావు. అంచేత నిన్ను మా ఇంట్లో గదిలో వుంచి తాళంవేసి, రేపు సరాసరి నిన్ను ఆఫీసుకు తీసుకెళ్ళి నీచేత జీతం తీసుకొనింపజేసి, ఆ డబ్బు నేను తీసుకుంటాను" అన్నాడు ధృడంగా సినిమాలో విలన్‌లా.

అప్పలరావు బ్రతిమాలాడు. చచ్చి [illegible] ఆడపిలనె పుడతా ననాన్నడు. దాంతో సవరాజు మరీమండి పోయాడు. దరిద్రుడా ఈ రకంగా నా దగ్గర డబ్బును ఇతరులకు కట్నరూపంలో పంచమంటావా అని కోపంతో జుత్తు పీక్కున్నాడు. సవరాజు వేసుకున్న సిల్కులాల్చి అప్పలరావు కన్నీటితో తడిచిపోయింది. ఆ తర్వాత సవరాజు పూర్తిగా తడిచిపోయాడు. అప్పలరావు కన్నీటితో. అయినా సినిమాలో విల న్లా అతనిగుండె కరగలేదు.


అప్పలరావు అద్దె గదికి తాళం పడ్డాది. అతని శాల్తీ ఇంఫాలా కారు ముందు సీట్లోకి నెట్టబడ్డాది. డ్రైవింగ్ సీట్లో సవరాజు కారు మన్ను తిన్న పాములా మెత్తగా జారింది.

"ఒరేయ్ సవరాజూ!నీచయోగంలో రాజయోగం ఇదేననుకుంటాను. కలల్లో ఇంపాలాకారునైనా ఊహించుకోని నేను ఇంపాలా కార్లో తిరుగుతున్నాను." అన్నాడు.

"ఒరేయ్అప్పలరావు రాజయోగంలో నీచయోగం అంటే ఇదే ననుకుంటాను. అడ్డెడు కుంకుడు కాయలతో తలస్నానం చేయించినా మకిలి వదలని తలమాసిన నీలాంటి దద్దమ్మలకు ఆకొందలు అప్పిచ్చి వసూలు చేసుకోవడానికి, ఆరు లీటర్ల పెట్రోలు తగలెట్టుకోవాల్సిన ఖర్మ నాదిరా" అన్నాడు యెదురుగా వస్తున్న గడ్డిబండిని తప్పిస్తూ.

"ఒరేయ్ నువ్వు కార్యసాధకుడైన విక్రమార్కుడిలా..."

"అదుగో మళ్ళా కొత్తరకం పొగ డ్తలు ప్రారంభించావ్" అన్నాడు తరనితో బెదరిస్తూ.



"కాదురా నువ్వు నిజంగా గొప్ప పట్టుదలగల రాజవంశానికి చెందిన వాడివేలే!" అన్నాడు సీరియస్‌గా.

చెప్పొద్దూ సవద్రాజు రాజవంశ మనగానే కొంచెం మెత్తబడ్డాడు. "ఐతే నువ్వు భేతాళుడివా?" నవ్వాడు.

"పోనీ అలాగే ననుకో. నీకు మార్గాయాసం తెలియకుండా వుండడానికి ఒక కథ చెబుతాను. దానికి సమాధానం చెబితే ఈ నెలలో నాజీతంతో అప్పుతీర్చేస్తాను. ఒకవేళ చెప్పలేక పోయావనుకో నేను చెబుతాను. నాకు రెండునెలలు గడువు ఇవ్వాలి. ఇదీ కండిషన్ చెప్పనా" అడిగాడు.

"ఓ చెప్పు" అన్నాడు ధీమాగా. కారు చెట్టు ప్రక్కలో పార్కుచేసి. "ఇప్పుడు నేను చెప్పబోయే మనిషి మనిద్దరికీ తెలుసు. వాడి కథ చెబుతాను" అంటూ ప్రారంభించాడు.

* * *

చలం అని పిలువబడే సింహాచల అద్దం ముందు నిలబడి అప్పటికే అయి సార్లు అందంగా తల దువ్వుకోవాల దువ్వుకున్నాడు.

"అబ్బె! యీ క్రాఫు బాగులేద ఏడుసార్లు చెరిపేసుకున్నాడు. అంతం మాత్రంగా ఆరుసార్లు పౌడరుతో మేకప్ చేసుకున్నాడు. ఇంకా తృప్తి కలగడం లేదు. జరగబోయే సంఘటన అతని మనస్సులో తీయని వూహలు రేపుతోంది. వొక అంచున మనస్సు మల్లెల మాల లూగుతోంది. వొక అంచున మనస్సు భయాందోళన మధ్య వూగుతోంది.

"ఈ రోజు సుందరితో కలిసినప్పుడు అన్ని విషయాలు మాట్లాడేయాలి" అనుకున్నాడు. మనస్సులో మాట ఎదురుగా

లో వున్న అతని శాస్త్రీ వింది
ంది. ఎరువు వేసుకున్న బట్టల్తో టకప్
కుని టై కట్టుకుని ఫుల్ బూటుతో
టకమని శబ్దం చేసుకుంటూ సుందరిని
సే వుత్సాహంతో మనస్సులోని ఉద్వే
గో చోటు చేసికోగా తొందరగా
క సాగించాడు. నడుస్తూ నాగావళీ
తీరంలోని నవ్యనూతన విరహోత్క
లా ఎదురు చూస్తున్న, సుందరిని
హించుకున్నాడు.

* * *

చలం అనబడే సింహాచలం అనే బీద
లేజీ విద్యార్థి సుందరిని చాలా
ఢంగా, ఘాటుగా ప్రేమించాడు.
ని ప్రేమ లోతు, బంగాళా ఖాతం
తూ ఒక్కటే. అందరూ ప్రేమించ
నికి, సింహాచలం ప్రేమంచడానికీ
ంతో తేడా వుంది. సుందరి అందగత్తె
ం క పోవచ్చు. మనులు తుమ్మెద
క్కలు కాకపోవచ్చు. పసిమి పచ్చని
హం, నడుముందా లేదా అనేసోయగం.
ు త్తుకు తగ్గ లావు, బుగ్గల్లో ఎర్ర గులా
ల కాంతులు, ఇవన్నీ సుందరి అందానికి
్వాలిఫికేషన్సులా డిగ్రీలు అక్కర్లేదు.
ందరు అందాన్ని చూసి ప్రేమిస్తే,
ందరు చలాకీతనాన్ని చూసి ప్రేమించ
చ్చు. కొందరు చిలిపితనాన్ని చూసి
ప్రేమిస్తే కొందరు హుందాతనాన్ని
చూసి ప్రేమించవచ్చు! ఇందులో ఏ
రత్వా సుందరిలో లేదు. తనకో ఆడ
ోడు కావాలి. అందుకు ప్రేమించా
ంటుంది సింహాచలం మనస్సు.

సుందరి అసలు పేరు బాలాత్రిపుర
సుందరి. సుందరి అని పేరు సురతాంగా
మార్చుకుంది. సుందరిలో పేరుకు తగ్గ
అందం లేకపోతే మానె, అందవికారం
కూడా వుందనే మాట మిత్రులనుకుంటూ
వుంటారు. ఒకమిత్రుడు యీ విషయం
ముచ్చటిస్తే 'నాకళ్ళతో చూడు ఆ
అమ్మాయి అందాలు నీకు కన్పిస్తాయి''
అన్నాడు. ఆదెబ్బతో ఆ వచ్చిన మిత్రుడు
వచ్చినట్లే తోక ముడుచుకు వెళ్ళి
పోయాడు. సుందరిని చూచే వాళ్ళకి
ఒక కన్ను మెల్ల బాగా కనిపిస్తుంది.
మెల్ల అదృష్టానికి చిహ్నమే కాకుండా,
ఆమె పుట్టుకవల్ల, ఆ మెల్లవల్ల ఆమె
తండ్రి ఆస్తి, ఆమె పుట్టిన తరువాత
పదిరెట్లు పెరిగిందన్న నమ్మకం వున్న
వాడు. ఏది ఎలాగ వున్నా చలం
ప్రేమించాడు.

చలం, సుందరి చాలా విచిత్రమైన
పరిస్థితుల్లో కలుసుకున్నారు. ఆరోజు
మామూలుగానే కాలేజీకి వెళ్ళాడు.
విరామ సమయంలో చలం సర్వీ చెట్ల
నీడన కూర్చుని ఏదో ఆలోచిస్తూ రాసు
కుంటూ వుంటే సుందరికి ఆమె స్నేహితు
రాలు సరోజ మన కథానాయకుడిని
చూపిస్తూ.

''తనేనే! సింహాచలంగారని ఒక
రచయిత. చలం అన్న పేరుతో కథాని
కలు, వ్యాసాలు, గేయాలు రాస్తూ
వుంటారు. ఈ నెల పత్రికలో 'మనసు
గతి ఇంతేలే'కథానిక వ్రాసారు''అంటూ
పరిచయం చేసింది.

సుందరి అలాగా అంటూ ఆశ్చర్య
పోయి అక్కడే నిలబడిపోయి 'నమస్తే'

అంది చలాన్ని చూస్తూ. అనుకోని సంఘటనకు చలం తడబాటుపడ్డాడు. రాస్తున్న కలాన్ని మూసేసాడు. అతను రాస్తున్న ప్రేమ గేయం సగంలో ఆగిపోయింది.

ముగ్గురూ ఇసకలో కూర్చున్నారు.

"మీ కథలు చాలా చదివాను. మీ కథంటే నేను చెవి చేసుకుంటాను, మొన్న "విధి రాకాసి" కథ ఎంత గొప్పగా వ్రాసారు" అంటూ చలంమీద నున్న తన అభిమానాన్ని వెల్లడించుకుంది. ఇంతలో ఆమె కారు డ్రైవరు టిఫిన్ తెచ్చిపెట్టాడు. అది ముగ్గురూ పంచుకున్నారు.

చలం ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఒక ఆడకూతురు తన కథల్ని అభిమానించడం అతనికి ఎంతో ఆనందం కలిగించింది. తను రాసిన కథల్ని తన తాలుకా అభిప్రాయాల్ని సుందరి ముందు ఏకరువు పెడదామని కొండంత సంబరపడ్డాడు. గానీ అప్పుడే గంటకొట్టడంవల్ల అభిమాన నటుని సినిమా ఫెయిలైన ప్రేక్షకునిలా నీరసపడిపోయాడు.

ఆ తర్వాత, ఆ సర్వీ చెట్టు నీడలు, ఆ ప్రదేశంవాళ్లకి సమావేశ వేదికలయ్యాయి. వాళ్లిద్దరూ కథల్ని గురించి, కథకుల గురించి, రచయిత్రుల గురించి, పత్రికల గురించి, సినిమాల గురించి, చర్చించుకోవటం, మామూలు ప్రేమకథల్లో ప్రేయసీ ప్రియులు కలుసుకున్నంతగా మామూలైపోయింది.

ఆ సమావేశంలో సుందరి గురించి చలానికి చాలా విషయాలు తెలిసాయి. ఆమెకు తల్లి లేదు. తండ్రికి ఒక్కర్తే కూతురు. ఆమె ఇంట్లో అల్లారు ముద్దుగా పెరిగింది. ఆమె ఇష్టానికి తండ్రీ ఏనాడూ అడ్డు చెప్పడు. అయితే చలం విషయం సుందరికి అతనిద్వారా ఏమీ తెలీదు.

రచనలమాట ఎలాగున్నా ఆంధ్ర దేశంలో రచయితలకు కొదవలేదు. సిగ్గు చలం అనబడే చలం రచనలు చేయకుండా రచనలు వండుతాడు. రచన రుచి ఎలాగున్నా వంటకం తయారైందా లేదా అన్న విషయమే అతనికి ప్రధానం. సుందరికి కూడా కథలు రాయాలని ఉత్సాహం గమనించి తన కథని సుందరి పేరుతో పెట్టి పంపించాడు. ఆంధ్రదేశంలో ఆడ రచయితలకు ఉన్న డిమాండు, గ్లామరు మొగ రచయితల లేదన్న సంగతి చలానికి బాగా తెలుసు. అసలు ఆశ్చర్యపడకుండానే సుందరి అనతి కాలంలో రచయిత్రిగా మంచి పేరు వచ్చింది. అందువలన సుందరి-చలం సాన్నిహిత్యం బాగా పెరిగింది. సుందరి కూడా ఉడతా భక్తిగా కథలకు ప్లాట్లు అందించటం ఇద్దరూ కలిసి రాయటం మొదలైనవి చేసారు. పేరు వచ్చిందన్న స్వార్థంతో కానీయండి, మరేదైనా కానీయండి. సుందరికి చలంమీద కృతజ్ఞతాభావం, పెరిగింది. చాలాసార్లు సుందరి దివ్యభవనానికి వెళ్ళాడు. సుందరి తండ్రిని పరిచయం చేసింది. ఆయన చాలా గౌరవించాడు.

అది ఫైనలియర్ కావటంతో కథ రచనకు తాత్కాలికంగా స్వస్తిచెప్పి, ఇద్దరు పరీక్షల్లో సీరియస్‌గా చదివారు. మామూలుగా [illegible]

రికి పార్టు మిగిలిపోయింది.

* * *

ప్పటికే సుందరివచ్చి కూర్చుని ఏదో కుంటోంది. సూర్యుడు చీకటి ఎరుపు న్ని సముద్ర గర్భంలో దాచుకుంటు డు. చెమటలు కక్కుకుంటూ ఆదరా రాగా వచ్చి కూర్చున్న చలాన్ని సి నవ్వింది.

"ఏదో విషయముంటేగానీ అమ్మాయి సు నవ్వరే. సంగతేమిటి?" అన్నాడు ం రుమాలుతో ముఖంతుడుచుకుంటూ.

కెరటాల మీదనుండి వచ్చే చల్ల లి వాళ్లి శరీరాల్ని మెత్తగా తాకు ంది.

"కొత్తకథ. స్వంతంగా రాద్దామను న్నాను. ఈ కథలు, కథారచన తలుచు ంటే నాకు యెక్కడలేని ఆశ్చర్య ంస్తుంది. సృష్టికర్త తన ఇష్టం వచ్చి ట్లు మనుష్యుల్ని సృష్టించినట్లు, మనం ాసే కథల్లో పాత్రలు, మన ఇష్టంవచ్చి ట్లు మలుచుకుంటాం. అంటే కేవలం నం కూడా సృష్టికర్తల మన్నమాట" అంది.

"కానీ మన జీవితాలు మలచుకోవటం మన చేతుల్లో లేదు" అన్నాడు.

"అలాగెందు కనుకోవాలి. మనం తలుచుకుంటే, మన జీవితాలు మనం చక్కగా మలచుకోగలం కదా?" అంది ఆశ్చర్యంగా అతని వేపు చూస్తూ.

"నువ్వింకా కథా సముద్రంలో మున కలు వేస్తున్నావు కదా...ఆ పార్టు పూర్తిచేయగూడదా?"

"దానిదేముంది లెండి నా ప్రశ్నకు జవాబులు చెప్పరేం" అంది.

"ఏదీ మన చేతిలోలేదు. ఒకమలుపు వరకూ, మనం ఏది జీవితం, ఏది బ్రతుకో తెలిసికోలేము. 'మనం ఎన్నో రకాల మన స్తత్వాలు గల పాత్రలు సృష్టిస్తాము. మన మనస్సులో చెలరేగే భావాల్ని మనం సమంగా అంచనాలు కట్టలేం. అంతవరకెందుకూ మనం ఇంతకాలంనుండీ స్నేహితులం కదా. ఏనాడైనా నా మనస్సుని చదివావా నువ్వు."

సుందరి ఆశ్చర్యపోయింది.

"ఏమండీ మీరు ఈ రోజు వింతగా మాట్లాడుతున్నారు...మీ మనస్సు నేను చదవట మేమిటి?" అంది.

చలం తటపటాయించాడు. దూరంగా ఎక్కడో బ్రిడ్జిమీదనుండి పోతున్న బస్సు హారను శబ్దం ఆగుతూ, ఆగుతూ విన్పించుతోంది. ఏది ఏమయినా మనస్సులోవున్న దృఢనిశ్చయాన్ని చెప్పాలనుకున్నాడు గుండె దిటవు చేసుకుని.

"సుందరీ మనం కలిసిన తొలినాటి నుండీ నిన్ను నేను ఆరాధిస్తున్నాను. నా మనస్సునిండా నేకాదు, నా జీవితం నిండా నీవే నిండివున్నావు. నీవు నా సౌందర్య దేవతవు. పరీక్షలైపోయేవరకూ నిరీక్షించాను. ఇక నీ నిర్ణయంపై నా బ్రతుకు భవిష్యత్తు ఆధారపడివుంటుంది." అన్నాడు ఆశగా ఆమె వేపు చూసి. సుందరిబుగ్గల్లో యెరుపుదనం వచ్చింది. ఈ ప్రశ్న ఆమె కథల్లోలాగే తన జీవితంలో ఇంత వేగంగా యెదురవుతుందని ఊహించ లేదు.

"ఏమండీ! మీకు మా కుటుంబంగురించి ఏమీ తెలియదు. మాదంతా ఒక చిత్ర కథ. మానాన్నగారు వర్ణాంతరవివాహం

చేసుకున్నారు. అప్పటినుండి, మా జాతి నుండీ మమ్మల్ని బహిష్కరించారు. ఆ అవమానాన్ని భరించలేక దిగులుతో మా అమ్మ నన్ను కన్న తరువాత కన్ను మూసింది. మా నాన్నగారు ఎన్నో కష్టాల కోర్చి ఈనాడు ఇలాంటి ఉన్నత స్థితికి చేరుకున్నారు. వర్ణాంతర వివాహం చేసుకోవడానికి మీరు అంగీకరిస్తారా?''

చలం గుండెల్లో రాయి పడింది. యెక్కువ వివరాలు అడగలేకపోయాడు. కొన్ని గజాల దూరంగా తోటలో సుందరి తీసుకొచ్చిన ఫియట్ కారు తళతళా మెరుస్తోంది.

''సుందరీ! మనం ఈ తరానికి ప్రతినిధులం. మనం కొత్త సమాజం సృష్టించాలి. స్వతంత్ర భారతదేశంలో వర్ణాలు, అంతరాలు, మన మధ్య విభేదాలు నిర్మూలన చేయడానికి మనం కంకణం కట్టుకోవాలి'' అన్నాడు ఆవేశంగా పిడికలి బిగించి.

''మీరు నన్ను ఆరాధిస్తున్నారు. కానీ మీ ఆరాధ్యదేవత కావటానికి నాకంత సౌందర్యం లేదే'' అడిగింది సందేహంగా.

''సుందరీ! బాహ్య సౌందర్యంలో విలువలేదు. నీ మానసిక సౌందర్యం, మన స్తత్వం, సెంటిమెంట్లు నాకు నచ్చాయి. అదీగాక మన ఇద్దరం రచయితలం. జీవితంలో ఇంకా ముందుకు పోగలం అన్న ఆశతో మన జీవితాలు నందనవనం కావాలన్న కోరికతో నా ఆరాధనను అంగీకరించు'' అన్నాడాప్యాయంగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.



**''అత్తగారూ, అత్తగారూ నాకో చిన్న సాయం చేసి పెట్టరూ—ఈ రెండు సీసాలలో మందేదో, విషమేదో మరిచిపోయాను కొంచెం రుచి చూసి చెప్పరూ?**

సుందరి ఏటిమీద అలలను చూస్తు కూర్చుంది. చలం చేతిలో తన చేతిని మృదువుగా విడిపించుకుంది.

''యేమండీ పెండ్లికి ముందు మీరు మీ జీవితాన్ని నిర్దుష్టంగా సరిదిద్దుకోండి తర్వాత సంగతి ఆలోచిద్దాం'' అంది సన్నగా.

చలం నీరసించిపోలేదు. ఆమె అభ్యర్థన, ఆశలేని హృదయంలో వసంతగానం ఆలపించింది. ఆశ జీవితం మీద భవిష్యత్తుకు పునాది రాయి. చీకటి చక్కగా కరుగుతున్న వేళ, ఇద్దరు ప్రేమికులు యెవరి దారిన వారు వెళ్ళిపోయారు, అద్దె గదిలో పడుకున్న చలం సుందరి కోరికను అర్థం చేసుకోవడానికి, అరడజను సిగరెట్టు పెట్టెలు కాల్చిగానీ అర్థం చేసుకోలేకపోయాడు. అసలే ప్రేమ వివాహమే కాకుండా వర్ణాంతర వివాహం, తండ్రి అంగీకరించకపోతే బయటకు తనతోపాటు వచ్చిన సుందరిని ఎలా పోషించగలడు. ఈ సంగతి

హించిన సుందరి ఆలోచనను మనస్సునే అభినందించాడు అర్ధరాత్రి నిద్రని చలం. తోటి రూమ్‌మేట్ నిర్విచాగా నిద్రపోతున్నాడు గురకపెట్టి.

* * *

చలానికి ఉద్యోగం వచ్చింది. అతని ళ్ళమీద అతను నిలబడే ఉద్యోగం. డుగావుంటేఓ ఆడకూతుర్ని పోషించగే వుద్యోగం. సుందరికీ సంతోష ర్త చెప్పాలి. తన కోరిక నెరవేర్చువాలి. ఉద్యోగం కోసం తను ఎన్ని ట్లు పడిందీ తలచుకుంటే తనకే శ్చర్యం వేస్తుంది. సుందరికీ వుద్యోగ ర్త వినగానే ఇంతకుముందు మాట చ్చినట్లుగా పెండ్లికి వొప్పుకుంటుంది. న జీవితంలో వెన్నెలలు, పన్నీటి ల్లులు కురిపిస్తుంది. అంత ఆనందాన్ని ప్పిట లాంటి గుండెల్లో, ఇముడ్చుకుని లం సుందరి ఇంటికి వచ్చాడు. సుందరి డాయింగు రూములో సోఫాలో ూర్చుని, యేవో ఫోటోలు చూస్తోంది. ప్రక్కనే గుమస్తా వినయంగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

చాలాకాలం తర్వాత చలాన్ని చూసిన సుందరి ఆప్యాయంగా ఆహ్వానించింది. చలం సోఫాలో కూర్చున్నాడు. టీపాయ్ మీదనున్న ఫోటోలు. తను ఊళ్లో లేనపుడు ప్రఖ్యాత నటశేఖరుడు "రామేశ్వర్"తో ఆ మహానటుని అభిమాన సంఘ అధ్యక్షురాలు సుందరి తీయించుకున్న ఫోటోలవి.

"ఫోటోలు చాలా బాగావచ్చాయి." అన్నాడు లోపలికి వెళ్ళి కాఫీ తెచ్చిన సుందరితో.

"మీరు వూళ్ళో లేరట. మా బంట్రోతును పంపిస్తే, మీ రూమ్మేటుగారు చెప్పారు. 'రామేశ్వర్' గారిని మీకు పరిచయంచేసి వుండేదాన్ని. మా ఇంటికి టీకి పిలిచాను. మహానటుడండీ ఆయన. ఆయన నటించిన సినిమా విడుదలైన మొదటిరోజు తప్పక చూస్తాను" అంది ఆరాధనా భావంతో.

"నిజమే సుందరీ. నీ ఆదేశానుసారం. నేను ఉద్యోగం సంపాదించుకోవడానికి పై వూరు వెళ్ళాను. నా జీవితాన్ని నిర్దుష్టంగా సరిదిద్దుకున్నాను. ఎలక్ట్రికల్ డిపార్టుమెంటులో వుద్యోగం దొరికింది. ఇక నీవు నాకు ఆనాడు వాగ్దానం చేసినట్లుగా మనం పెండ్లి చేసుకోవడమే తరువాయి" అంటూ చలం యెంతో వుత్సాహంగా చెప్పుకుపోతున్నాడు.

సుందరి ఆశ్చర్యంగా భృకుటి ముడి వేసింది.

"చలంగారూ! మీరు పొరబడ్డారు. నేను మిమ్మల్ని పెండ్లి చేసుకుంటానని వాగ్దానం చేయలేదు. మీరు అడిగినప్పుడు మీరు జీవితంలో స్థిరపడండి చూద్దాం, అన్నాను. అంటే నా కోరికను మీరు ఇలా అర్థంచేసుకుంటే మన్నించండి. ఈనాటి వుద్యోగం పరిస్థితుల్ని దృష్టిలో వుంచుకుని నేను మిమ్మల్ని ఆ విధంగా అర్థించాను. యేది యేమైనా మీరు ఉద్యోగం సంపాదించారు. నా శుభాభినందనలు మీకు" అంది.

చలం త్రాగుతున్న కాఫీ పూర్తిగా విషమయమైపోయింది. భూమితోపాటు కళ్ళు, శరీరం గిర్రున తిరుగుతున్నట్లనిపిం




చింది. బాగా హిట్ అవుతుందనుకున్న అభిమాన నటుడి సినిమా పూర్తిగా దెబ్బ తిన్నప్పుడు అభిమాన సంఘ సభ్యుడు పడే బాధకంటే అతీతమైన బాధ అతని మనస్సును పొగమంచుగా ఆవరించింది. సుందరితో ఇంకేమీ మాట్లాడలేక పోయాడు. సుందరి పిలుస్తున్నా వినకుండా వెళ్ళిపోయాడు. ఉద్యోగం వచ్చిందన్న సంతోషాన్ని తిరస్కారం కొండచిలువలా కబళించి వేసింది.

సరాసరి రూముకు వచ్చేసి కూర్చున్న అతని మనస్సు ఎంతో వ్యాకులమయి పోయింది' 'నా సుందరేనా ఈ మాటలంది, అని పదేపదేసార్లు మననం చేసుకున్నాడు. 'విశ్వాసఘాతకీ నీ పేరే స్త్రీ, రాక్షసీ నీ పేరే స్త్రీయా వర్ధిల్లు! వర్ధిల్లు!'' అన్న పేరుతో ఒక డజనుకు పైగా కథలు రాసి, పాఠక ప్రపంచంమీదకు వదిలేద్దామనుకున్నాడు. కానీ చాలా పత్రికలు న్యూస్ ప్రింటు కొరతవల్ల రచయితలు కథలు పంపవద్దని ప్రకటన చేయడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

తనకు చేసిన మోసానికి, అన్యాయానికి, సుందరిమీద ఒక బ్రహ్మాండమయిన నాటకం రాసి, తనే హీరోగా ఆంధ్రదేశంలో ఉచిత ప్రదర్శన లిద్దామనుకున్నాడు. గానీ కొత్తగా చేరిన ఉద్యోగంలో శలవు లివ్వరని తెలిసిన తరువాత, ఉద్యోగం ఊడిపోతుందన్న భయంతో ఆ ప్రయత్నం మానుకున్నాడు. భగ్నప్రేమికుడు దేవదాసులా త్రాగాలనుకున్నాడు గానీ ఆర్థిక ఇబ్బందులవల్ల మానేసాడు. పోనీ కనీసం సిగరెట్లు అయినా విపరీతంగా త్రాగుదామనుకొన్నాడు కానీ కొత్త బడ్జెట్ లో రేట్లు పెంచటంవల్ల అదీ మానేసాడు.

అయితే ఒకరోజు 'రామేశ్వరరావు అభిమాన సంఘంవారు రామేశ్వరరావు,

టినరోజు అభినందన సభలో మాట్లాడ రి స్థానిక రచయిత్రైన చలాన్ని పిలిస్తే లం రామేశ్వర్రావు నటించిన కొన్ని సినిమాలలో అతని నటనను అనుకరించి తని పాత్రపోషణను గురించి చక్కగా మాట్లాడాడు. ఆ సభలో అభిమాన సంఘం అధ్యక్షురాలు వుంది.

ఈ సంఘటన జరిగిన రెండురోజుల తర్వాత సుందరి ఒకనాటి రాత్రి పార్వ లా దేవదాసు (చలం) రూముకు వచ్చింది. అప్పుడు అతని రూమ్‌లోవుండే రూమ్‌మేటు, రెండో ఆట సినిమాకని చలం జేబులో 'హలో' (ఐదురూపా యలు)ను తీసుకుని వెళ్ళిపోయాడు. ఆనాటి సంఘటనకు చలాన్ని సుందరి క్షమాపణ కోరి సిగ్గుతో వివాహానికి అంగీకరించింది. చలం వారంనాడు తిరిగి వస్తాయనుకున్న చిత్రం శతదినోత్సవం చేసుకోవడానికి పురోగమిస్తే నిర్మాత మనస్సు యెలా ఉంటుందో అలాగయిపోయింది. మరు క్షణంలో సుందరిని తన గాఢ పరిష్వంగం లోకి తీసుకున్నాడు. తర్వాత వారం రోజుల్నాడు, సుందరీ వాళ్ళ నాన్న ఘనంగా పెండ్లిచేశాడు.

* * *

అప్పారావు కథ చెప్పటం మానే శాడు. సవ్రాజు అతనివేపు కొరకొరా చూస్తున్నాడు. అతని చేతివేళ్ళ మధ్య సిగరెట్లు వెలగటంలేదు.

“ఇప్పుడు చెప్పు సవ్రాజూ! సుందరి చలాన్ని యెందుకు పెండ్లిచేసుకుంది. చలం సుందరిని నిజంగా ప్రేమించి పెండ్లి చేసుకున్నాడా? అసలు చలం యెవరు? నా యీ ప్రశ్నలకు సరియైన ముడి కట్టు విప్పుకోగలిగితే నేన్ని అప్పు రేపు ఒకటో తారీఖునాడు జీతంలో తీర్చే స్తాను. లేకపోతే నేను చెబితే నీ అప్పు తీర్చడానికి రెండు నెలలు టైము తీసు కుంటాను” అని ప్రశ్నించాడు.

సవ్రాజు అయిదునిముషాలుమాట్లాడ లేదు.

అప్పారావు ప్రశ్న అతనికి అయోమయ మయిపోయింది. ఆ ప్రశ్నకు సమంగా సమాధానం అతనికి తెలుసు. తెలియదు. సిగరెట్ ముట్టించుకున్నాడు. కారు స్టార్టు చెయ్యడానికి తాళంమీద చేయివేస్తే అప్పారావు తాళాలు తీసుకుని జేబులో వేసుకున్నాడు.

“ఒరేయ్ సవ్రాజూ, భేతాళుడిలా నా ప్రశ్నకు సమాధానం చెప్పకపోతే తల వెయ్యి చెక్కలు (హత్తోస్మి) కావా లని నేను శపించలేను కానీ, నీవు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పకపోతే, నీ ఇంపాలాకారు వొట్టే” అన్నాడు.

“ఒరేయ్ నేను సమాధానం చెప్ప లేనురా” అన్నాడు నీరసంగా. కారు మీద ఒట్టుతో బెంగపెట్టుకుని.

“ఐతే మన పందెం ప్రకారం నేను చెబుతాను” అన్నాడు అప్పారావు.

“ఒరేయ్ పూర్వం వివాహాల్లో ఆర్ద్రత వుండేది. ప్రేమ వుండేది అభిమానం, గౌరవం, ఇవన్నీ వివాహ వ్యవస్థలో ఇమిడివుండేది కానీ యీనాడు అవేం లేవు...

సుందరికి మొదటినుండీ చలం అంటే అభిమానమే గానీ ప్రేమలేదు. కథల కోసం అతనితో స్నేహం చేసింది. అతని స్నేహ ఫలితంగా తను శ్రమ పడకుండా రచయిత్రి అయింది. అలాగే చలం సుంద రిని ప్రేమించలేదు. అతను అందగాడైనా బీదవాడు. తను చదివిన బోడి బియ్యేకు

రెండు మూడు వందల జీతానికి పైగా రాదు. సుందరి మొత్తం ఆస్తికి వారసురాలని తెలిసి, వర్ణాంతర వివాహం అనే ముసుగు వేసుకుని, ఆమె అందంగా లేకపోయినా పెండ్లిచేసుకుంటానని అరించాడు" అన్నాడు అప్పల్రావు. జేబులో నిన్న సగం తాగి ఆరిపేసిన బీడీ మళ్లా వెలిగించుకున్నాడు.

"మరి మొదట తిరస్కరించిన పెండ్లికి యెందుకు వొప్పుకుంది?"

"అక్కడికే నేను వస్తున్నాను సవ్రాజూ! సుందరికి వచ్చిన సంబంధాలు గొప్పవే వచ్చాయి. కానీ ఏవీ ఆమె మనస్సుని ఆకర్షించలేదు. ఆ వచ్చిన సంబంధాలన్నీ తన తండ్రిలా వర్ణాంతర వివాహాలు చేసుకున్న కుటుంబాలనుండీ వచ్చినవే. సుందరి మనస్తత్వం వేరు. ఆమె చూసిన వరుల ఫోటోల్లో తనకు కావల్సిన మనిషి దొరకలేదు. ఆ వరులకయినా ఏ ఉద్యోగమో, వ్యాపారమో తప్ప ప్రత్యేకమయిన అభిప్రాయాలు అభిరుచులు లేవు. చలాన్ని తిరస్కరించిన కొద్దిరోజుల్లో అతను రామేశ్వరావు అభినందన సభలో పాల్గొనడం అతను రామేశ్వరరావును అనుకరించి బ్రహ్మాండమైన అభినయం చేయడంలో సుందరి కళ్ళకు, ఆ మహా నటుడు తన యెదుట వున్నట్లే అనుభూతి కలిగింది. ఆ అనుభూతిని శాశ్వతం చేసుకోవాలని ఆశపడి, అతన్ని మొదట తిరస్కరించినా పెండ్లి చేసుకుంది. కానీ నాకు తెలిసినంత వరకూ సుందరి చలాన్ని ముందు ప్రేమించ లేదు. పెండ్లి అయిన తరువాత ప్రేమిస్తే ప్రేమించవచ్చు, తప్పనిసరి కాబట్టి. ఇదీ సుందరి సైకో యెనాలిసిస్" అన్నాడు.


"భారతి" లో లత

గెలుపొందిన ఎమ్మెల్యేలా వుందాతని మనస్సు. సవ్రాజు నీరసంగా నిట్టూర్చాడు.

"చాలా వివరంగా చెప్పాను. కనీసం ఆ మనిషెవరో చెప్పు" అడిగాడు అప్పల్రావు. సవ్రాజు ముఖంమీద రంగు వెలసిన చిరునవ్వు పెదవులవరకూ వచ్చి ఆగిపోయింది.

"నువ్వు చెప్పలేవని నాకు తెలుసు సవ్రాజూ. వాడెవడో ఈ కారు అద్దంలో చూడు కన్పిస్తాడు. ఇదిగో నీ కారు తాళాలు. గుడివీధిలో కోటీశ్వరరావు అప్పిస్తానన్నాడు. అక్కడికి వెళ్ళాలి. రెండు నెలల తర్వాత మళ్ళా కలుసుకుందాం" అని కారు డోరు తెరచి కేక కందనంత దూరం పారిపోయాడు, అప్పల్రావు, కనీసం వెనక్కి తిరిగి చూడకుండా.

సవ్రాజు ఓడిపోయానన్న కోపంతో కారు స్టార్టుచేస్తూ అద్దంలోకి చూసాడు